www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 258 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7ఆదివారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| 6 Volume : 13 | Issue : 258 | Rangareddy | Editor : Yela.Purushotham | 7, sunday, December ,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## సనాతన ధర్మాన్ని పాటించాలి

**• తెలంగాణ రాష్ట్ర హిందూదేవాలయాల అర్చకుల సంఘం అధ్యక్షులు చిలుకూరు బాలాజీ పూజారి రంగరాజన్**

**అమ్డాపూర్ లో ఘనంగా 18వ మహాపడి పూజ**





మొయినాబాద్, 06డిసెంబర్ (నగర నిజం):నేటి సమాజంలో ప్రజలు సనాతన ధర్మాన్ని పాటించినప్పుడే శాంతిభద్రతలు కాపాడుకొగలుగుతామని, సనాతన ధర్మంతో మానవుల్లో భక్తిభావన, ప్రశాంతత నెలకొంటుందని తెలంగాణ రాష్ట్ర హిందూదేవాలయాల అర్చకుల సంఘం అధ్యక్షులు, చిలుకూరు బాలాజీ పూజారి రంగరాజన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో కేబీసీ కుటుంబ సభ్యులు నిర్వహించిన అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా విధానాన్ని లం గర్వొస్ గణపతి గురుస్వామి, సురేష్ గురుస్వామిలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హొమం, కుమారస్వామి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి నూతన వస్త్రాలు, పండ్లు సమర్పించి నైవేద్యంతో మహామంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ ప్రజలలో భక్తి పెరిగినప్పుడే మానవుడికి మనశాంతి, ప్రశాంతత నెలకొంటుందన్నారు. పాఠశాలలను దేవాలయాలుగా కొలవడం అందులో క్రమ శిక్షణ, విద్య, విజ్ఞానం నేర్చుకుంటారన్నారు. అదే విధంగా దేవాలయాల్లో దైవ దర్శనంతో పాటు ప్రశాంతత,మనశాంతి లభిస్తుందని సూచించారు. ప్రజలు అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణం ఉంటుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేబీసీ కుటుంబ సభ్యులు, మండల విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు నర్సింహ్మాచారి, రవీందర్ చారి, శంకరాచారి, రమేష్చరి, సిద్ధప్ప చారి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, మాజీ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి, నరోత్తంరెడ్డి, బూర్గు రవళిగోపికృష్ణారెడ్డి, మండల విద్యాధికారి మల్లయ్య, వివిధ ప్రాంతాల నుంచి, గ్రామాల నుంచి వేలాధి మంది భక్తులు పాల్గొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## మల్లేపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి



రాజ్యాంగాన్ని,ప్రజాహక్కులను కాపాడుకుందాం: మల్లేపల్లి ప్రభాకర్ పిలుపుసంగారెడ్డి డిసెంబర్ 6 (నగరనిజం న్యూ స్)బీడాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగని రాసి మనదేశానికి అంకితం చేశారు అని ప్రజా కార్మిక హక్కుల నాయకుడు మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు ,కొండాపూర్ మండలం,పారిశ్రామిక ప్రాంతం మల్లేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచులు,పాండురంగం,జగదీశ్వర్, ఏం పి టి సి రామదాసు,మాజీ ఉప సర్పంచ్ రామప్ప మహిళా సంఘం నేత సంపంగి పద్మక్క,మైనార్టీ నాయకుడు అలీబాబా సవారీ, అంబేద్కర్ సంఘం నాయకులు,గడ్డం మో గు లయ్యా, సురేంద్, జార్జ్ తదితరాలు మాట్లాడుతూకుల, మతాలకు,అతీతంగా గ్రామంలోని ప్రజలందరూ ఐక్య ఐక్యము తో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు రాబోయే ఎన్నికలో ప్రజల పక్షం కార్మికుల పక్షాన పని చేసే నిస్వార్థ నాయకుని మల్లేపల్లి గ్రామ సర్పంచిగా గెల్పించుకొని ప్రజా,కార్మిక,హక్కులు,సమస్యలు సాధించుకోవాలన్నారు.

## సాయి ఈశ్వరాచారి మరణం తీరని లోటు

**• ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఆర్. కృష్ణయ్య డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )బిసి ల హక్కుల సాధన కై ఆత్మాహుతి చేసుకుని, చికిత్స పొందుతూ మరణించిన సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూకుటుంబానికి 2 కోట్ల నష్టపరిహారం అందజేయాలని,500 గజాల స్థలం కేటాయించాలని,కుటుంబ సభ్యుల్లో ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సాయి ఆత్మకు శాంతి చేకూరేందుకు స్థానిక ఎన్నికలు వాయిదా వెయ్యాలి. నిర్వహించాలని, బిసిలకు 42% రిజర్వేషన్లతోఎన్నికలు జరపాలని డిమాండ్ చేసారు.సాయి ఈశ్వరాచారి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించిన వారిలో ఆర్. కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, గుజ్జ సత్యం, డా. ర్యాగా అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. బిసి రిజర్వేషన్ల అమలు, ప్రయోజనాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే ఈ విషాదానికి కారణమని నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.జగద్గిరిగుట్ట బీరయ్య నగర్‌లోని ఆయన నివాసానికి శనివారం నాడు చేరుకున్న బిసినాయకులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. సాయి ఈశ్వర్ ను స్మరిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా పెద్దఎత్తున్న నినాదాలతో ప్రాంతమంతా హొరెత్తించారు. సాంస్కృతిక కళాకారులూ ఉద్యమ పాటలు పాడారు. “సాయి ఈశ్వరాచారి త్యాగం వెలకట్టలేనిది. ప్రజల ఆవేదనను ప్రభుత్వం తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. . ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం,” అని కృష్ణయ్య తెలిపారు. స్థానిక ఎన్నికలను వెంటనే వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తోని ఎన్నికలు జరపాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనువిప్పు తెచ్చుకొని కామారెడ్డి బి.సి డిక్లరేషన్ లోని హమిలన్ని నేరవేర్చలన్నారు. రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ“సాయి ఈశ్వరాచారి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. ఇంత గంభీరమైన సంఘటన జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం, నియంత్ర వైఖరికి నిదర్శనం అన్నారు. సాయి కుటుంబాన్ని ప్రభుత్వం సముచితంగా ఆదుకోవాలని ఇప్పటికైనా ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్ణయాలు వెంటనే చేపట్టాలని అయన కోరారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ “బిసిల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగాలు చేసే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం అన్నారు. సాయి ఈశ్వర్ మరణం తెలంగాణా ప్రభుత్వంకు తీవ్రమైన హెచ్చరిక,” అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ “మన హక్కుల కోసం పోరాటం చేస్తున్న బిసి బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి ఎంతో బాధాకరం. తెలంగాణ సాధనలో 1,200 మందికి పైగా బిసి, బహుజన, వంచిత వర్గాల బిడ్డలు ప్రాణాలు అర్పించారు. ఇక చాలు ఇక నుంచి బలిదానాలు కాదు ౦ పోరాటమే మార్గం,” అని స్పష్టం చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి ఉల్లంఘించేది కాంగ్రెస్

**• బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ఆ మహనీయుడి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు , వేముల అశోక్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ , ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మార్లడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి ఉల్లంఘించేది కాంగ్రెస్ అని విమర్శించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం భారత ప్రజలందరికీ సమానత్వం, న్యాయం, మౌలిక హక్కులు అందించింది. అయితే ఈ రాజ్యాంగాన్ని వరుసగా ఉల్లంఘించిన కాంగ్రెస్ పార్టీ దాదాపు 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన సమయంలోనే, అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగాన్ని అనేకసార్లు మార్చే ప్రయత్నం చేసింది. ఎమర్జెన్సీ విధించి మౌలిక హక్కులను తొక్కిన ఘనత కూడా కాంగ్రెస్‌కే సొంతం.అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వని పార్టీ – కాంగ్రెస్, 1955లో నెహ్రూ గారికి, తరువాత ఇందిరా గాంధీకి భారతరత్న ఇచ్చినా, రాజ్యాంగ నిర్మాత, నిష్కళంక దేశభక్తుడు అంబేద్కర్ కు దేశ అత్యున్నత పురస్కారం ఇచ్చే ప్రయత్నం చేయలేదు.భారత రాజ్యాంగానికి, సామాజిక న్యాయ సంస్కరణలకు డాక్టర్ అంబేద్కర్ అసమానమైన కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ ఆయనకు దక్కాల్సిన గుర్తింపును ఇవ్వలేదు. 1990లో బిజెపి మద్దతుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు మరణానంతరం భారతరత్న లభించింది. అంబేద్కర్ గారి స్మారకాలను ‘పంచతీర్థాలు’గా నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.నరేంద్ర మోదీ ప్రభుత్వం రావడంతో అంబేద్కర్ గారిని విశ్వవ్యాప్తంగా గౌరవించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టింది.మహూలో భారీ స్మారక నిర్మాణం, నాగ్‌పూర్‌లో వారి జీవితానికి సంబంధించిన క్షేత్ర అభివృద్ధి, ముంబైలో స్మారక ప్రాజెక్టు, లండన్‌లో అంబేద్కర్ గారు చదువుకున్న ఇంటిని భారత ప్రభుత్వం కొనుగోలు చేసి మెరుగైన లైబ్రరీగా ఏర్పాటు, ఇవన్నీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలను ఎంత గౌరవిస్తుందో చూపుతాయి.దళిత–బీసీ వర్గాల కోసం పోరాడేది బిజెపి, మాటలు చెప్పేది కాంగ్రెస్.అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. అదే స్ఫూర్తితో బిజెపి కూడా బడుగుబలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతుంది.కానీ ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ చేసి ప్రజలను మోసం చేసింది. బీసీలకు అన్యాయం జరుగుతుందని బాధపడి బీసీ యువకుడు ఈశ్వర్ చారి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చాలా బాధాకరం.ఆ యువకుడి కుటుంబానికి సంతాపాన్ని, పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.యువత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను, అన్యాయంపై పోరాడండి, కానీ ప్రాణాలు తీసుకోవద్దు. బతికి పోరాడితేనే మార్పు తేవచ్చు. చావు కాదు, చైతన్యమే సమాజాన్ని మార్చుతుంది.అంబేద్కర్ గారి ఆలోచనలు – దేశానికి శాశ్వత దిక్సూచి.అంబేద్కర్ దేశవ్యాప్తంగా ప్రతి పేద%–%బలహీన వర్గాల ప్రజలకు నాయకుడు. వారి ఆలోచనలను అనుసరించే బాధ్యత మనందరిదీ.ఈరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తరఫున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో నడవడం బిజెపి ప్రభుత్వ ధ్యేయం – ధర్మం – దిశ.అని అన్నారు.

## అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలి

**• “దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి చిరిగె శివకుమార్ జీ పిలుపు**



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్–సికింద్రాబాద్ జిల్లా, అల్వాల్ నగర శాఖ ఆధ్వర్యంలో సామాజిక సమరసత దివస్ (డా:బిఆర్ అంబేద్కర్ వర్ధంతి) సందర్భంగా శ్రీ అభ్యాస్ జూనియర్ కాలేజీ లో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి “దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి చిరిగె శివకుమార్ జీ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను ఎదుర్కొని అవమానాలను తట్టుకొని తన కటోర శ్రమతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అదిరోహించిన గొప్ప వ్యక్తి ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపడానికి సమానత్వాన్ని నెలకొల్పడానికి ఎంతో కృషి చేశారు...అట్లాగే కులమత బేధాలు లేకుండా లింగ భేదాలు లేకుండా సమాజమంతా ఒక్కటే అని చాటిచెప్పినటువంటి ఆ మహానీయుడు వర్ధంతి రోజు సామాజిక సమరసత దివస్ జరుపుకోవడం జరుగుతుంది...కాబట్టి మనమంతా కూడా ఆ మహానీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో అంబేద్కర్ ని కొంతమంది ఒకే కులానికి ఒకే మతానికి చెందిన వాడిగా చిత్రీకరిస్తూ అంబేద్కర్ స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నారు. కానీ అంబేద్కర్ ఒక కులానికో,మతానికో చెందినవాడు కాదు అంబేద్కర్ భారతదేశంలో ఒక సంపద. అంబేద్కర్ భారతదేశ యొక్క గౌరవం కాబట్టి భారతదేశంలో ఉన్నటువంటి అందరు కూడా అంబేద్కర్ ని గౌరవిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.. అంబేద్కర్ గారి ఆశయాలు సాధిద్దాం అనే నినాదంతో ఈ దేశంలో సమానత్వం కోసం పనిచేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహీందర్ గారు, సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ,నగర కార్యదర్శి రిషి,పాండు, సుశాంత్, ఎక్కిందర్,యశ్వంత్, వైభవ్ మరియు కళాశాల టీచర్స్, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే వేడుకలు

- హెూంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో ముఖ్యమైన అంతర్భాగం.
- ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం :వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే వేడుకలను జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ పరేడ్ కమాండర్, ఆర్ఐ అంజాత్ పాషా నుండి గౌరవ వందనం స్వీకరించి, హెూంగార్డ్స్ పరేడ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. హెూంగార్డ్ సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, నీట్ టర్న్ ఔట్ ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హెూంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా మారిందని కొనియాడారు. అత్యవసర పరిస్థితులలో, ప్రకృతి విపత్తుల సమయంలో, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు పట్టణ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు హెూంగార్డ్ అధికారులు అదనపు బలంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. హెూంగార్డుల నిబద్ధత మరియు క్రమశిక్షణ పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు.హెూంగార్డుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హెూంగార్డ్ సిబ్బంది యొక్క రోజువారీ వేతనాన్ని రూ921 నుండి రూ 1000కి, అలాగే పరేడ్ అలవెన్స్‌ను రూ 100 నుండి రూ 200కి పెంచడం జరిగిందన్నారు. అంతేకాక, జిల్లాలో విధి నిర్వహణలో మరణించిన కృష్ణ వెంకట్ రెడ్డి ఇద్దరు హెూంగార్డ్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికీ రూ 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. హెూంగార్డ్ వ్యవస్థ యొక్క క్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ, అంకితభావం మరియు క్రమశిక్షణ కనబరిచిన పలువురు హెూంగార్డ్ సిబ్బందికి ఎస్పీ స్నేహ మెహ్రా తమ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు పరేడ్ డ్రిల్ చాలా ముఖ్యం అని వివరిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క హెూంగార్డు అధికారికి పేరుపేరునా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ హెూం గార్డ్స్ అధికారులతో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పి వీరేష్ , వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, హెూం గార్డ్స్ జిల్లా ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా మరియు పోలీసు సిబ్బందితో పాటు హెూంగార్డు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా గొడిశాల లలిత సోమయ్య ముందుకు



కోదూరు, 06 డిసెంబర్, (నగర నిజం) :కోదూరు గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా గొడిశాల లలిత సోమయ్య ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రగతి మార్గంలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తాను అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.కన్న ఊరు రుణం తీర్చుకునేందుకు సేవ చేయాలనే సంకల్పంతో బరిలోకి దిగుతున్నానని లలిత సోమయ్య గ్రామ పెద్దలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను ఉంగరం (రింగు) గుర్తు పై పోటీ చేస్తున్నట్లు తెలియజేస్తూ, తమ ప్యానెల్ లో నిలబడ్డ వార్డు సభ్యులందరికీ ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొడిశాల లలిత సోమయ్య భారీ మెజార్టీతో గెలిచి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నివాళులర్పించిన కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్



షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం సాంస్కృతిక వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు అర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోస్గి శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సమగ్ర సమాజ నిర్మాణంలో సమాన హక్కులు, విద్య మరియు న్యాయం అత్యంత కీలకమని యువతలో అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, ఏ. నరసింహ గౌడ్, యాదయ్య, భాస్కర్ గౌడ్, ఆర్. రాజేందర్ గౌడ్, నరసింహ, మహేశ్, ప్రకాష్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా ఫ్లాగ్ మార్చ్

- చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ప్రజల్లో ధైర్యం నింపడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశం
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం : ఎన్నికల దృష్ట్యా కొడంగల్ నియోజకవర్గంలో శనివారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, కొడంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) శ్రీధర్ రెడ్డి రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో, కొడంగల్ మండలంలోని క్రిటికల్ గ్రామాలుగా గుర్తించబడిన ప్రాంతాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులపల్లి, అంగడిరాయచూరు, మరియు రావులపల్లి గ్రామాలలో కొడంగల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో పాటు, టీజీఎస్పీ (తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్) మరియు ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) పోలీస్ సిబ్బంది కలిసి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెపినారు. ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని ఎస్పీ గారు హామీ ఇచ్చారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలలో ధైర్యాన్ని పెంచి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే వారికి బలమైన హెచ్చరిక పంపడమే తమ లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

# హస్తినాపురం శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ ప్రధానోత్సవం



హస్తినాపురం, 6 డిసెంబర్, (నగర నిజం) : హస్తినాపురం శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ సహా ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డిఆర్డిఓ సైంటిస్ట్ బి. మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైంటిస్ట్ బి. మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాసా లాంటి వినూత్న శాస్త్రీయ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఇవి విద్యార్థులలో దాగివున్న సాంకేతిక వైజ్ఞానిక నైపుణ్యాల పెంపుదలకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. భవిష్యత్తులో దేశానికి సైంటిస్టుల ఆవశ్యకత పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ బి. ఉష మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులకు కొత్త ఆవిష్కరణలకు దారితీసే ఉద్దేశంతో నాసా కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన నాసా పోటీల్లో పాఠశాల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసారి కూడా విద్యార్థులు మరింత చురుకుదనంతో పాల్గొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ కార్యక్రమాల నిర్వహణలో శ్రీ చైతన్య పాఠశాల ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ రవికుమార్, అకాడమిక్ డీన్ జి. ప్రవీణ్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ రాజేశ్వరి, నాసా ఇంచార్జ్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆచర్లగూడెం గ్రామ సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ ఏకగ్రీవ ఎన్నిక



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 6,నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొలికపొంగు ఉప్పలమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో గ్రామంలో అన్ని పార్టీల సహకారంతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ-సీతరాములు మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు అన్ని పార్టీలు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచర్ల గూడెం గ్రామాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# చైత్య భూమికి పుట్టిన రోజు సందర్శన




చైత్య భూమి, 6 డిసెంబర్, (నగర నిజం) : స్వేరోస్ హైదరాబాదు నగర కార్యదర్శి కుమార్ షాను తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మహారాష్ట్రలోని బాబాసాహెబ్ అంబేద్కర్ స్మారక స్థలం చైత్య భూమిని సందర్శించారు. ప్రతి సంవత్సరం తన జన్మదినం రోజు చైత్య భూమికి వెళ్లడం తనకు ఒక అలవాటుగా కొనసాగుతున్నట్టు చెప్పారు.ఈ సందర్భనలో బాబాసాహెబ్ అంబేద్కర్ రెండవ మనుమడు భీమ్రావు అంబేద్కర్‌ను కలుసుకుని మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. కార్యక్రమంలో పాకాల వంశీ, సమత సైనిక్ దళ్ అధికారి వికాస్ కామ్లే తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో 'క్రౌన్ ఎన్ బ్లూమ్ సెంటర్' ఘనంగా ప్రారంభం



ఎల్బీనగర్, డిసెంబర్ 6, (నగర నిజం) ఎల్బీనగర్ పరిధిలో క్రౌన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "క్రౌన్ ఎన్ బ్లూమ్ సెంటర్" (హెల్పింగ్ చిల్డ్రెన్ బ్లూ త్రో ఎర్లీ సపోర్ట్) ను ప్రముఖ వైద్య నిపుణులు పారమిత హాస్పిటల్ ఎండీ డాక్టర్ ధనరాజ్, సైకాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్, న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి, సైకాలజిస్టులు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ డాక్టర్ జయరాం, ఎల్బీనగర్ నియోజకవర్గం పాస్టర్ అసోసియేషన్ సెక్రటరీ కెవిఎన్ జాకబ్ కలిసి సెంటర్‌ను ప్రారంభించారు. నిర్వాహకులు క్రౌన్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాచమల్ల సత్తయ్య మాట్లాడుతూ... మా స్కూల్ లో ప్రత్యేకతలు ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీ, స్పీచ్ థెరపీ, సెన్సోరి ఇంటిగ్రేషన్, స్పెషల్ ఎడ్యుకేషన్, రిమీడియల్ టీచింగ్ వంటి ప్రత్యేక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. వీరస్వామి, ఆర్. సునిత, ఆర్. రవికుమార్, ఏ. శివకుమార్, సొసైటీ సభ్యులు, మరియు స్కూల్ స్టాప్ మెంబర్స్, డాక్టర్ రఘురాం బండి ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్, రమ్య సైకాలజిస్ట్, హరినాథ్ ఫిజియోథెరపిస్టు, సంధ్యారాణి స్పెషల్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు. స్థానిక మహిళలు, యువకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే ఆయనకి నిజమైన నివాళి



శాంతినగర్, 6 డిసెంబర్, (నగర నిజం) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతినగర్ బస్ స్టాప్ వద్ద మహనీయుడి విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను మాట్లాడుతూ దేశంలో ఇంకా కనిపిస్తున్న అసమానతలను నిర్మూలించాలనే లక్ష్యంతో అంబేద్కర్ తన జీవితం మొత్తం అంకితం చేశారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప పత్రం అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారని తెలిపారు.ఓటు హక్కు దేశ ప్రధానమంత్రికి ఎంత విలువగా ఉంటుందో సామాన్యుడికి కూడా అంతే విలువగా ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి పవిత్రమైన ఓటు హక్కును కులం, మతం, డబ్బు, మద్యం కోసం అమ్ముకోవడం అంటే భవిష్యత్తును తాకట్టు పెట్టుకున్నట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రజలందరిదని, సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే దేశం సుస్థిరంగా ముందుకు సాగుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనే ఆయనకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని షాను పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బ్రాహ్మణపల్లి సుధాకర్, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్న అనిరుద్, ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ నాయకులు మురళి, సూర్య, సాహిత్, రోహిత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు




ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్, ఇంద్రానగర్ నగర్ డి కాలనీ, మిర్జాలగూడ ఎక్స్ రోడ్, 6 డిసెంబర్, (నగర నిజం) :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అడ్డగుట్ట డివిజన్ సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్, ఇంద్రా నగర్ డి కాలనీ, మిర్జాలగూడ ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు, స్థానిక సభ్యులు విస్తృతంగా పాల్గొన్నారు.స్థలాల్లో అంబేద్కర్ ప్రతిమలకు పూలమాలలు అర్పించి ఆయన సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం ప్రతి వ్యక్తి కట్టుబడి పనిచేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాల్లో శ్రీనివాస్ గౌడ్, అమర్ బన్సోడే, గోనె శ్రీనివాస్, కుమార్, జావీద్, శేఖర్, రమేష్, మహేందర్, వెంకటేశ్వర్, లక్ష్మీ నారాయణ, ప్రవీణ్, ఇమ్తియాజ్, పోచయ్య, త్రిపాఠి, రాజక్, మహేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్ , స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీవాసులు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నగర్ నిజాం ప్రతినిధి):జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మరియు చురుకైన నాయకుడు నవీన్ యాదవ్‌ను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, వంశీ, నరేష్, ప్రవీణ్, రత్నాచారి, సతీష్, కమినేని వాసు, గోపీ తదితరులు పాల్గొన్నారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో సాధించిన ఘన విజయానికి గుర్తుగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను శాల్‌తో సన్మానించి అభినందనలు తెలిపారు.ప్రజాసేవలో ఆయన నాయకత్వం మరింత బలపడాలని, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెద్దలు చిన్న శ్రీశైలం యాదవ్‌ను కూడా కలసి గౌరవించడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి - బీఆర్ఎస్ జిల్లా నేత కోనమొల్ల శ్రీనివాస్

- శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక
- అంబేద్కర్ కు ఘనంగా నివాళి అర్పించిన గులాబీ నేతలు కొనమొల్ల,జయసింహ, మంచర్ల మోహన్ రావు



రాజేంద్రనగర్,డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువత నడుంబించాలని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత కొనమొల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. దేశానికి దశ, దిశా మార్గ నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. శనివారం నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్,రాచమల్ల జయసింహ,మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), చిన్న గండు రాజేందర్, మంచర్ల హరికృష్ణ,వెంకట్ రెడ్డి,పరంధాములు, జీవీ పవిత్ర సాగర్, అరవింద్, శేఖర్ తదితర నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ నేత కొనమొల్ల శ్రీనివాస్.... అంబేద్కర్ దేశానికి మార్గం నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు అని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతీయులకు ఒక పవిత్ర గ్రంథం వంటిదన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో యువత నడుచుకోవాలని కొనమొల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

# మన్సూరాబాద్‌లో డ్రైనేజీ పనులు, సంక్షేమ భవనం ప్రారంభం



మన్సూరాబాద్, 6 డిసెంబర్ , (నగర నిజం): హయత్ నగర్ ప్రాంతం మన్సూరాబాద్ డివిజన్‌లో జిహెచ్ఎంసి ఉప ఫ్లోర్ నేత, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి, లెక్చరర్స్ కాలనీలో సంక్షేమ సంఘ భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు.సిఎస్ఆర్ కాలనీలో సుమారు రూపాయలు ఏడు లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించగా, లెక్చరర్స్ కాలనీలో సుమారు రూపాయలు నలభై లక్షలతో నిర్మించిన సంక్షేమ సంఘ భవనం మొదటి అంతస్తును కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, లోక్ సభ ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో పెండింగ్లో ఉన్న సిఎస్ఆర్ కాలనీ పనులకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఏఎస్‌ను పలుమార్లు కలిసి నిధులను మంజూరు చేయించుకోవడంతో ఇవి ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇంకా కొన్ని కాలనీలలో తాగునీటి పైపులైన్, భూగర్భ డ్రైనేజీ లైన్లకు అంచనాలు సిద్ధమై టెండర్ ప్రక్రియలో ఉన్నాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. లెక్చరర్స్ కాలనీ సంక్షేమ భవనం నిర్మాణం కార్పొరేటర్ ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం పూర్తయ్యిందని, కాలనీలో భాష్యం బ్లూమ్స్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో సి.సి. రహదారులను అందంగా నిర్మించామని, మిగిలిన రోడ్లలో డ్రైనేజీ సి.సి. రహదారి పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు సత్తిపండు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య యాదవ్, కృష్ణయ్య, యం. రవి కుమార్ గౌడ్, బి. వెంకట రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పి. గోపాల్ రెడ్డి, యాదయ్య, మోహన్ రెడ్డి, సీనియర్ పౌరుడు చింతల యాదగిరి, విష్ణు వర్ధన్ రాజు, చంద్ర రెడ్డి, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈర్లపల్లిలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి కట్న శ్రీశైలం ప్రచారం వేగం




షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా కట్న శ్రీశైలంపై గ్రామ ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతోంది. ఇంటింటి ప్రచారం వేగంగా కొనసాగుతుండగా, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన కట్న శ్రీశైలం, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కష్టపడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ బలం, నమ్మకం, ఆశీస్సులతో ముందుకు నడిపిస్తుండటం తనకు మరింత శక్తినిస్తున్నదన్నారు.ప్రచారానికి గ్రామ ప్రజలు విశేష స్పందన చూపుతున్నారు.

# నాగోల్ లో 'వి 4 ఈవెంట్స్ 2025' కి భారీ స్పందన: ప్రముఖ కార్పొరేటర్ల సందర్శన





ఎల్బీనగర్, డిసెంబర్ 6, (నగర నిజం) నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో "వి 4 ఈవెంట్స్" నిర్వహిస్తున్న ఫ్యాషన్, ఫుడ్, ఫన్ మహోత్సవం సందడిగా సాగుతోంది. ఈ కార్యక్రమానికి "కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మన్సూరబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బి.ఎన్.రెడ్డి కార్పొరేటర్ మోద్దు లచ్చిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు నూకల పద్మారెడ్డి" ముఖ్య అతిథులుగా హాజరై నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను అభినందించారు. డిసెంబర్ 6 %ు% 7, 2025 తేదీల్లో జరుగుతున్న ఈ ఫెస్ట్‌లో స్టాల్స్‌ను పరిశీలించిన వారు ప్రజలకు మంచి షాపింగ్, వినోదం అందుతున్నట్లు పేర్కొన్నారు. నిర్వాహకులు "రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిలింగ్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి, పిండి శిరీష రెడ్డి కొత్త కాపు శశిరేఖ రెడ్డి" తెలిపారు ఈసారి రికార్డు స్థాయిలో 140 కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం విశేషమని. కిడ్స్ ఫన్ జోన్, 15ం ఫుడ్ స్టాళ్లు, అన్‌లిమిటెడ్ షాపింగ్‌తో పాటు ప్రతి గంటకు గిఫ్ట్స్, తాంబోలా, లక్కీ డ్రాలో సిల్వర్ కాయిన్స్, హోం అప్లయెన్సెస్ వంటి బహుమతులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు పద్మ మహేశ్వర్ రెడ్డి, జక్క గీతారెడ్డి మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఈవెంట్‌ను విజయవంతం చేశారు.

# ఉంగరం గుర్తుకు ఓటేద్దాం జెట్ట లావణ్య రమేష్ ను గెలిపిద్దాం



షాద్‌నగర్, 6 డిసెంబర్ (నగర నిజం): నందిగామ మండల పరిధిలోని మోత్కులగూడ గ్రామంలో స్థానిక సర్పంచ్ అభ్యర్థులు జెట్ట లావణ్య రమేష్ ఉంగరనం గురుతుకు మద్దతుగా గ్రామ ప్రజలతో ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ప్రజల ఆశీస్సులతో గెలుపు సాధిస్తామని అభ్యర్థులు నమ్మకం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ప్రజలకు తమ అజెండాను వివరించారు. యువత, మహిళలు, వృద్ధులు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేశారు.గ్రామ సర్వం గ పాస్ చేసే అవకాశం ఇవ్వండి అభివృద్ధి మన ఒట్టు" అని రమేష్ లావణ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగుట్టలో అండర్ డ్రైనేజ్ పనులు పరిశీలన



అడ్డగుట్ట, 6 డిసెంబర్ 2025, (నగర నిజం) : సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ ఇన్ చార్జ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట ప్రాంతంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. వరుసగా జరుగుతున్న వర్షాల కారణంగా నీరు నిల్వ అవటం, మురుగు ప్రవాహం అడ్డంకులు ఏర్పడటం పై స్థానిక ప్రజలు పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వడంతో అధికారులు స్పందించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పెద్ద పరిమాణం ఉన్న పైపులు వేసి డ్రైనేజ్ మార్గాన్ని విస్తరించే పనులు చేపట్టారు.ఈ పనులు పూర్తయ్యే సరికి అడ్డగుట్టలో వర్షపు నీటి నిల్వ సమస్య కొంతవరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు, మురుగు ప్రవాహం సజావుగా సాగి కాలుష్య సమస్య కూడా తగ్గుతుందనే భావన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ ఇన్ చార్జ్ అదం భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అబ్దుల్ నిస్సార్, స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు. స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.


# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 42వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

- అన్నదాత , పడిపూజ ప్రభులు  చంద్రమౌళి అనురాధ కుటుంబ సభ్యులు, దంపతులు



మన్సూరాబాద్, డిసెంబర్ 6, (నగరనిజం):  మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ...నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# రాయికల్ పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి



రాయికల్ డిసెంబర్ 06 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం డా. బి ఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్ గ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షులు లింగంపల్లి రాజేష్, కలమడుగు మల్లేష్, మారంపల్లి రాజేష్ , నాగరాజు ,అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి రాజా గారి రేణుక రాజా గౌడ్ ను గెలిపించండి



రాయపోల్ మండలం, డిసెంబర్, 6,(నగర నిజం): వడ్డేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా రాజా గారి రేణుక రాజా గౌడ్ ను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా 20 సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ ఇప్పుడు వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ మహిళగా రావడం వలన అతని భార్య రేణుక ఆశ వర్కర్ గా పనిచేస్తున్న ఆమెను గ్రామ ప్రజల కోరిక మేరకు జాబ్ ను రిజైన్ చేయించి సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని అన్నారు. ఆమె ఆశ వర్కర్ గా ఉండి గ్రామంలోని ప్రజలకు ఎన్న లేని సేవలు చేసి ప్రజల యొక్క గుర్తింపు పొందిందని తెలిపారు. ఇప్పుడు గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సువర్ణ అవకాశాన్ని మాకు కల్పిస్తే గ్రామ అభివృద్ధికి సేవ చేసుకుంటామని,ఈ సందర్భంగా ప్రజలను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, మహేష్, కృష్ణ, భాను, కనకరాజు ,రవి, కృష్ణ, నర్సింలు, శివ, బాలరాజు, గణేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు

నగరనిజం

7ఆదివారండిసెంబర్,2025

# బలిదానాలు వద్దు బరిగేసి కొట్లాడుదాం

- బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,6,(నగర నిజం): సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ పార్టీయే కారణమని, అతని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో సాయి ఈశ్వర చారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించి, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ 42% చేస్తా అని హామీలు ఇచ్చి అమలు చేయని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బీసీల పట్ల అవలంబిస్తున్న దొంగ వైఖరిని బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీల తీరును ప్రజలు గమనించి స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యువత బలిదానాలు చేసుకోవద్దని బరి గీసి మన రిజర్వేషన్లు మనం సాధించుకుందామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణకర్ నర్సింగరావు,మర్కంటి కనకయ్య, జఖీయుద్దీన్,మామిడి శ్రీధర్, నవాజ్ మీరా, మల్లేశం గౌడ్, బొగ్గుల చందు, శ్రీరామ్ శ్రీధర్, కూరాకుల సాయి, కనకరాజు యాదవ్, డాకని బిక్షపతి, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

- ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 6,(నగర నిజం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఏసీపీ ఆఫీస్ ఎదురుగా ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు సల్ల శ్రీనివాస్, డాకని బిక్షపతి, ఇది గాని శివులు, డాకని కుమార్, ఇది దుర్గయ్య, గూండ్ర నర్సింలు, డాకని దత్తయ్య, రాజి శ్రీను, సోమ్ సురేష్, దుర్గి శివ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

# అప్పగళ్ళ జగన్ సేవలకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రశంస

## హోమ్ గార్డ్స్ రైసింగ్ డేలో అవార్డు అందజేత



కూకట్పల్లి డిసెంబర్ 06,(నగర నిజం ప్రతినిధి) :సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన హోమ్ గార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమంలో, ఫింగర్ ప్రింట్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్న అప్పగళ్ళ జగన్ విశేష సేవలను గుర్తిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, , జగన్ కి ఆప్రిషియేషన్ సర్టిఫికెట్ అందజేశారు. డ్యూటీలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజల భద్రత పట్ల చూపుతున్న కట్టుబాటు నేపథ్యంలో ఈ సన్మానం లభించింది. సైబరాబాద్ పోలీస్ వ్యవస్థలో ఫింగర్ ప్రింట్ యూనిట్ సేవలు క్రైమ్ డిటెక్షన్‌లో కీలకమైనవని అధికారులు పేర్కొన్నారు. ఈ యూనిట్‌లో పనిచేస్తూ తన విధుల్లో ప్రతిభ కనబరుస్తున్న జగన్ ని అధికారి వర్గం అభినందించింది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన

- రాజ్యాంగం వల్లే భారతదేశ అభివృద్ధి
- సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ ఆధ్వరంలో




వనపర్తి జిల్లాబీ నగర నిజం డిసెంబర్ 6(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి పట్టణంలోని శనివారం నాడు రాజ్యాంగం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు అవకాశాల వల్లే దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు భారతదేశ అభివృద్ధి చెందుతు న్నారు అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ 69వ వర్ధంతిని. జై భీమ్ స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్, జై భీమ్ స్వచ్ఛంద సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్, కాలగమనం కంటె నిరంజనయ్య, గంధం నాగరాజు , నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడాడు అసమానతలు,అస్పూర్శత కుల మతాల తారతమ్యం లేని సమాజం అంబేద్కర్ ఆశయం. ఆ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం అన్ని వర్గాలకు సమానం గా అవకాశాలు,హక్కులు కల్పించారన్నారు. హక్కులు అవకాశాలను ప్రజలు ఉపయోగించుకొని ఎదగాలన్నారు. జై భీమ్ స్వచ్ఛంద సేవా సొసైటీ కార్యవర్గ సభ్యులు, వెంకటస్వామి, కృష్ణయ్య, శివశంకర్, పవనం చంద్రశేఖర్ ,నర్సింహ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను పోషించడం పిల్లల చట్టబద్ధ బాధ్యత

- జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



**జగిత్యాల్ డిసెంబర్ 06 (నగర నిజం) వృద్ధ తల్లిదండ్రులను పోషించడం పిల్లల చట్టబద్ధ బాధ్యత అని, నిర్లక్ష్యం చేస్తే జైలు, జరిమానా తప్పవని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ హెచ్చరించారు. ఆర్డీవో ఛాంబర్ లో గుల్లపేట, మల్లన్నపేట్, అల్లిపూర్ , పూడూర్, గ్రామాల వృద్ధుల నిరాధారణ కేసులను విచారించారు. వయోవృద్ధుల తరపున సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వాదించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవి కాంత్, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

# కత్తెర గుర్తుకు ఓటేయండి.. అభివృద్ధి దిశగా అడుగులు వేయండి

## గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము కృష్ణ






షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండలంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొమ్ము కృష్ణ ప్రజల మద్దతు కోసం ప్రచారాన్ని వేగవంతం చేశారు. "సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా.. నా జీవితం ప్రజలకు అంకితం" అని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడానికి తాను ముందుకు వచ్చానని, గ్రామ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు చంద్రపాల్ రెడ్డి, దారులింగం, ప్రబ్బయ్య, పిట్టల రాములు, అడ్వకేట్ అంజు, శివగళ్ల సురేష్, గడ్డమీది యాదయ్య, కేశమోని అంజయ్య యాదవ్, ఏపూరి ఆనందం, పద్ధతి కరుణాకర్, పూర్ణం శ్రీకాంత్, ఎర్రగుంట బాలరాజ్, అనంతయ్య, ఎదిరే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన పెద్దమందడి మాజీ కో ఆప్షన్ సభ్యుడు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా నగర నిజం డిసెంబర్ 6(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు ఫజల్ అహ్మద్ శనివారం నాడు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు గతంలో బి ఆర్ ఎస్ పార్టీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజాపాలన కొనసాగుతున్నందున స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫజల్ అహ్మద్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మొల్లోర్ శివారులో మహిళ హత్య అకృత్య సంబంధాల వివాదం నేపథ్యం

- అకృత్య సంబంధాలపై కలహం మహిళను ఉరి గొట్టి హత్య చేసిన నిందితుడు అరెస్ట్ : తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్
- సీఐపీ తూప్రాన్ రంగకృష్ణ నేతృత్వంలో దారా మల్లేష్ అరెస్ట్




మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్:ఫిర్యాది దాసరి సత్తయ్య తెలిపిన ప్రకారం, తాను భార్య దాసరి నర్సమ్మ (42)తో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారికి ఇద్దరు కుమారులు వంశీ (21), ప్రశాంత్ (18) ఉన్నారు. 02.12.2025 రాత్రి వంట విషయంలో పెద్ద కుమారుడు, భార్య మధ్య తగాదా జరిగిందని, అనంతరం భోజనం చేసి అందరూ నిద్రపోయారని సత్తయ్య పేర్కొన్నారు. 03.12.2025 ఉదయం భార్య నర్సమ్మ ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో గ్రామం, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. 05.12.2025 సాయంత్రం 4 గంటలకు షెరిల్ల గ్రామానికి చెందిన సల్లా మహేష్ సమాచారం మేరకు మొల్లోర్ గ్రామ శివారులోని బక్కమర్రి వద్ద మహిళ మృతదేహం కనిపించింది. అక్కడికి వెళ్లిన సత్తయ్య, ఆ మృతదేహం తన భార్య నర్సమ్మదేనని గుర్తించారు. మృతదేహం ముఖం నల్లబడటం, శరీరంపై పురుగులు, గొంతుకు బట్టతో బిగుతుగా కట్టివుండటం, కుండెక్కిన స్థితి వంటి లక్షణాలు గమనించారు. ఫిర్యాదుదారు తెలిపిన ప్రకారం, తమ గ్రామానికి చెందిన దారా మల్లేష్ తన భార్యతో అకృత్య సంబంధాలు పెట్టుకొని, ఇందువల్ల రెండు కుటుంబాల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, ఈ కోపంతోనే నర్సమ్మను హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా, సీఐపీ తూప్రాన్ రంగకృష్ణ, ఎస్ఐ యెల్దుర్తి రాజు నేర సిబ్బంది సహాయంతో నిందితుడు దారా మల్లేష్‌ను అరెస్ట్ చేశారు. మల్లేష్ వాంగ్మూలం మేరకు, 03.12.2025న నర్సమ్మతో కలిసి మొల్లోర్ గ్రామ శివారుకు వెళ్లినప్పుడు అకృత్య సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరగగా, కోపంతో నర్సమ్మ గొంతును నులిమి చంపి అక్కడి నుంచి పారిపోయినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మీడియాతో పోలీసులుతూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మీడియాతో తెలిపారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన

- అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం
- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 6(ప్రతినిధి ఎర్రమన్ను పడరాజు)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని శనివారం నాడు అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గార్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదనిఅంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం

- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా
- టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు,



కూకట్పల్లి డిసెంబర్ 06,(నగర నిజం ప్రతినిధి) :స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ లో బాబ్జి, బోయిన్ పల్లిలో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్షా, గౌస్ ,అక్రమ్ ,అస్లాం పాషా, రజిత ,సంధ్య ,కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.

## కుచారం గ్రామ రెండో వార్డ్ మెంబర్ గా మాలోత్ విజయ్ కుమార్ ఏకగ్రీవం



మెదక్ బ్యూరో: మనోహరాబాద్ మండలం కుచారం గ్రామ రెండో వార్డ్ మెంబర్ గా మాలోత్ విజయ్ కుమార్ ఏకగ్రీవం రిటర్నింగ్ అధికారి చేత పత్రం అందజేత.

## మాచినేనిపల్లి గ్రామంలో కీ"శే"గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి ఘనంగా 6వ వర్ధంతి వేడుకలు



నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం డిసెంబర్ 6(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) కీ" శే "గాదెల రత్న ప్రభాకర్ రెడ్డిగారి 6వ వర్ధంతి సందర్భంగా మాచినేనిపల్లి గ్రామంలో శనివారం నాడు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుముందుగా గ్రామ ప్రజలు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు తదనంతరం ఆయనగ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారుఅదేవిధంగా కొందరు గ్రామస్థులు మాట్లాడుతు ఆయనతో ఉన్న సంబంధాలు అదేవిధంగా వారికి చేసిన సేవలను మరియు వారికి చేసిన సహాయాన్ని గురించిమాట్లాడడం జరిగిందివంద సమస్యలు వేధిస్తున్నా"రత్న ప్రభాకరుడు" అనే ఒక పిలుపు గుండె ధైర్యం ఇస్తుంది..అదే స్ఫూర్తి తో ధీనజనులకు అండగా నిలస్తుంది.ప్రజా బలం, మహా నాయకుడు.క్రీ.శే . గాదెల రత్నప్రభాకర్ రెడ్డిగారి 6వవర్ధంతి సందర్భంగా వారికి ఇవే ఘన నివాళు లు అర్పించిన ఆయన అభిమానులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## చేగూర్ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటేయండి ఎ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్, మద్దతుగా మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విట్టల్ ముదిరాజ్



షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ మద్దతుగా చేగూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోస్టుకు పోటీ చేస్తున్న గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్, కత్తెర గుర్తుకు ఓటేద్దాం అని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ఆయన, "ఊరిని సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వండి. కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేస్తూ మద్దతు తెలపండి" అని కోరారు.గ్రామంలో రోడ్లు, చెరువుల అభివృద్ధి, మురుగు నిర్వహణ, పబ్లిక్ యుటిలిటీ సౌకర్యాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల బలోపేతం, రైతుల సమస్యల పరిష్కారం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ప్రజలే తన బలం అని భావిస్తున్నానని, గెలుపు సాధించిన వెంటనే గ్రామ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుడతానని తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం, మద్దతు తనకు తప్పకుండా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక.



**తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1వ వార్డు గొడుగుపల్లి నాగరాజు,, 2వ వార్డు గడ్డం యాదగిరి, 3వ బోడోల అంజయ్య,4వ వార్డు బొమ్మరపు సుకన్య, 5వ వార్డు గోదా శృతి, 6వ మంగమొళ్ల మారుతి,7వ వార్డు పాతూరు నవీన్ గౌడ్, 8వ వార్డు వెలుపల సత్తవ్వ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.**



## రబీ 2024-25 సీజన్ కు ధాన్యం పొందిన బాయిల్డ్ రైస్ మిల్లర్లు సీఎంఆర్ కస్టమ్ మిల్లింగ్ రైస్ పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు.





వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 6 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)శనివారం నాడు అదనపు కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు ప్రభుత్వం మూడు నెలలు గడువు పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లర్లు నిర్ణయిత గడువులోగా సీఎంఆర్ ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అదేవిధంగా రబీ 2024- 25 సీజన్ కు సంబంధించి జిల్లాలోని వివిధ గోడౌన్లలో ఉన్న 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన సీఎంఆర్ కూడా నిర్ణిత గడువులోగా మిల్లింగ్ చేసి అప్పగించాల్సి ఉంటుందని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా గౌతజి గూడెం రెండోవాడు అభ్యర్థి చుక్క సత్యనారాయణ



**మెదక్ బ్యూరో: మనోహరాబాద్ మండల్ లోని ఏకగ్రీవంగా గౌతజి గూడెం రెండోవాడు అభ్యర్థి చుక్క సత్యనారాయణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారులు**

## గొల్లపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్
- అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చిన మాజీ కౌన్సిలర్ అశోక్





రాజేంద్రనగర్,డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి లో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు స్థానిక మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ తో పాటు అంబేద్కర్ యువజన సంఘం నేతలు, స్థానిక నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నేతలు ముఖ్యఅతిథి అశోక్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్.... మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పుణ్యమా అని అన్ని వర్గాలకు రాజకీయంగా పదవులు దక్కుతున్నాయని గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప ఆర్థికవేత్తనే కాకుండా గొప్ప రాజనీతిజ్ఞుడు అని అశోక్ కొనియాడారు. ఆర్థిక అసమానతలను రూపుమాపి దేశ ప్రజలందరికీ సామాజిక న్యాయం దక్కేలా కృషి చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ కు దక్కిందని అశోక్ గుర్తు చేశారు. సమాజంలోని యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, అప్పుడే అంబేద్కర్ లక్ష్యాలు నెరవేరుతాయి అని అశోక్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు శేఖర్, నరేందర్ రెడ్డి తదితర కాలనీవాసులు అంబేద్కర్ యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## ముచ్చింతల్ పంచాయతీపై బీజేపీ జెండా ఎగరేస్తాం - బీజేపీ

- శంషాబాద్ (మం) ముచ్చింతల్ లో బీజేపీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ తరపున బీజేపీ నేతల ఎన్నికల ప్రచారం
- కత్తుల సుభాష్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రకటించిన బీజేపీ సీనియర్ నేతలు బీర్ల పెంటయ్య,చంద్రయ్య





రాజేంద్రనగర్,డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి బీజేపీ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ సీనియర్ నేతలు బీర్ల పెంటయ్య, చంద్రయ్య విశ్వాసం ప్రకటించారు. దళిత నాయకుడైన కత్తుల సుభాష్ ను ప్రజలు సర్పంచ్ గా ఎన్నుకొని పట్టం కట్టడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ లో బీజేపీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ తరపున ఆ పార్టీ సీనియర్ నేతలు బీర్ల పెంటయ్య (మాజీ సర్పంచ్), చంద్రయ్య తోపాటు పార్టీ నేతలు కార్యకర్తలు విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ సీనియర్ నేతలు.... పెంటయ్య, చంద్రయ్య ముచ్చింతల గ్రామం భారతీయ జనతా పార్టీకి పెట్టని కోట వంటిదని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాలకు సమాన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలన్నదే తమ ధ్యేయమని, ఆ దిశగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా తమ పార్టీ కృషి చేస్తుందని ప్రకటించారు. గతంలో ఇతర వర్గాలకు చెందిన వారిని సర్పంచులుగా ఎన్నుకున్నామని, ఈసారి ఒక దళితుడికి అవకాశం లభించినందున పార్టీ యువనేత కత్తుల సుభాష్ ను సర్పంచ్ స్థానానికి అభ్యర్థిగా నిలబెట్టినట్లు బీర్ల పెంచయ్య, చంద్రయ్య ప్రకటించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారతీయ జనతా పార్టీకి చెందిన దళిత యువనేత కత్తుల సుభాష్ ను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మద్దతుదారులు భారీ విజయం సాధించబోతున్నారని, ఫలితంగా గ్రామపంచాయతీ పై భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరేస్తామని బీర్ల పెంటయ్య, చంద్రయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





ఎల్బీనగర్, డిసెంబర్ 6, (నగర నిజం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని హయత్‌నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..."భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మా దేశానికి అందించిన సేవలు అపారమైనవి. సామాజిక సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్. ఆయన చూపిన మార్గం ప్రతి భారతీయుడికి అద్దం. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడం మనందరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు గోవింద చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు వస్పరి వెంకటేష్, ఈటబోయిన నరసింహ, సంగిశెట్టి లక్ష్మణ్, ఇతర నాయకులు కార్యకర్తలు మరియు దళిత దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- ఓటర్లకు విన్నవించిన అగ్గనూ ర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పినమోని మంజుల



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6:::సర్పంచ్ గా ఆశీర్వదించండి.. అగ్గనూర్ గ్రామ ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అభ్యర్థి పినమోని మంజుల స్పష్టం చేశారు.ఈ సందర్భంగాపిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, అగ్గనూరు మాజీ సర్పంచ్ లు భీమప్ప, జంగం విద్యా సాగర్, నాగిరెడ్డి, గాండ్ల వీరప్ప తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలోని వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఉంగరం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని, కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వస్తానన్నారు. నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి పినమోని మంజుల కోరారు.ప్రచార కార్యక్రమంలో వెంకటయ్య, వీరేశం, నరేంద ర్, రాములు, శేఖర్, నరేందర్, హన్మంతు, తలారి లక్ష్మణ్, నర్సింలు, చంద్రప్ప, అశోక్, వెంకటప్ప, రమేష్ సుమంత్, పెద్దింటి మహేష్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్కూడ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్ కు పట్టం కట్టండి -రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- నర్కూడలో కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి శేఖర్ యాదవ్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన నరేందర్
- గడప గడపకూ వెళ్లి శేఖర్ యాదవ్ గెలుపు కోసం ఓట్ల కోసం అభ్యర్థించిన నరేందర్



రాజేంద్రనగర్,డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ యువ నేత గడ్డం శేఖర్ యాదవ్ కు పట్టం కట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాటం సాగించే యువ నేత శేఖర్ యాదవ్ సర్పంచ్ అభ్యర్థికి అన్ని విధాలా అర్హుడని ఆయన ప్రకటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడలో లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్.... కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డోర్ టు డోర్ అన్నట్లుగా ఇంటింటికీ వెళ్లి శేఖర్ యాదవ్ గెలుపు కోసం ఓట్ల కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్.... శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గడ్డం శేఖర్ యాదవ్ నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించాలని గుర్తు చేశారు. గడిచిన కొంతకాలంగా పార్టీ అధ్యక్షుడిగా ఆయన నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటాలు సాగించాలని నరేందర్ గుర్తు చేశారు. పార్టీ అధ్యక్షుడిగా, నర్కూడ ఉప సర్పంచ్ గా శేఖర్ యాదవ్ నిరంతర ప్రజల్లో మెలిగారని, కష్టాల్లో ఉన్న ప్రజలకు వెన్ను దన్నుగా నిలిచారని నరేందర్ ప్రశంసించారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేసే గడ్డం శేఖర్ యాదవ్ లాంటి వ్యక్తిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని జెల్లపల్లి నరేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ మద్దతుదారు సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్ విజయం సాధిస్తే నర్కూడ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నరేందర్ అభిప్రాయపడ్డారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పంచాయతీ ఎన్నికల్లో సమర్థుడైన గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా ఎన్నుకోవాలని నరేందర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## రెడ్డిఘనపూర్ సర్పంచ్‌గా ఆశీర్వదించండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..

- సర్పంచ్ అభ్యర్థి బసంత్ తలారి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6::: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంరెడ్డిఘనపూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ గా గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బసంత్ తలారిఅన్నారు.ఈ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమై నవని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని. మనందరం కలిసి రెడ్డిఘనపూర్ కి అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని. మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. అమూల్య మైన ఓటును కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బసంత్ తలారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలోఅల్తాఫ్, ఆనందం, తలారి నరేందర్ బీసీ సంఘం ప్రెసిడెంట్, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



ఎల్బీనగర్, డిసెంబర్ 6, (నగర నిజం) డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం కొత్తపేట ఓల్డ్ విలేజ్ లోని యువచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత అయిన డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలు, ఆలోచనలు యుగయుగాలకూ స్ఫూర్తిదాయకం. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, స్వాభిమానానికి అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి యువత అనుసరించాల్సిన మార్గదర్శకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక పెద్దలు, కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ జోన్స్ స్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల స్వయం అసెంబ్లీ ప్రదర్శన




హైదరాబాద్, డిసెంబర్ 6, (నగర నిజం) రామంతపూర్ భరత్‌నగర్‌లోని సెయింట్ జోన్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన స్వయం అసెంబ్లీ కార్యక్రమం పాఠశాల ఆవరణను సందడితో నింపింది. తెలంగాణ అసెంబ్లీని తలపించేలా విద్యార్థులు సీఎం, మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేల పాత్రలను చక్కగా పోషించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతిపక్ష హోదాలో విద్యార్థులు అడిగిన పదునైన ప్రశ్నలు, ప్రభుత్వ హోదాలో ఉన్న విద్యార్థులు వివరించిన సంక్షేమ పథకాల అమలు విధానాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. అసెంబ్లీ కార్యకలాపాలు, రాజకీయ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పాఠశాల ప్రిన్సిపాల్ సూరం రామిరెడ్డి తెలిపారు. ఇలాంటి వినూత్న ప్రయత్నాలు భవిష్యత్తులో విద్యార్థులను మంచి ప్రజానాయకులుగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచర్లు, పాల్గొన్న విద్యార్థులను పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సూరం మమత రెడ్డి అభినందించారు.

## మంతట్టి సర్పంచ్‌గా ఆశీర్వదించండి గామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..

- సర్పంచ్ అభ్యర్థి తలారి శ్రీదేవి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6::: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంమంతట్టి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ గా గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తలారి శ్రీదేవి అన్నారు.ఈ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమై నవని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని. మనందరం కలిసి మంతట్టికి కొత్త అభివృద్ధి దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి మార్పు అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్య మైన ఓటును ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని తలారి శ్రీదేవి సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలోసర్పంచ్ అభ్యర్థి తలారి శ్రీదేవి, సురేష్, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో 'వి 4 ఈవెంట్స్ 2025'కు మంచి స్పందన





ఎల్బీనగర్, డిసెంబర్ 6, (నగర నిజం) నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న 'వి 4 ఈవెంట్స్ 2025' ఫ్యాషన్, ఫుడ్, ఫన్ ఫెస్ట్‌కు ప్రజలు మంచి స్పందన ఇస్తున్నారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కలసి ప్రారంభించారు. నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి, పిండి శిరీష రెడ్డి, కొత్త కాపు శశిరేఖ రెడ్డి మాట్లాడుతూ... ఈసారి 140కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని. కిడ్స్ జోన్, ఫుడ్ స్టాల్స్, లక్కీ డ్రాలో సిల్వర్ కాయిన్స్, హోం అప్లయెన్సెస్ వంటి బహుమతులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి అని తెలిపారు.

## ఘట్కేసర్ మున్సిపాలిటీలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు



ఘట్కేసర్ మున్సిపాలిటీ డిసెంబర్ 6 (నగర నిజం)ఘట్కేసర్ మున్సిపాలిటీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అర్పించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి. రైతు సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి. మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు. మాజీ కౌన్సిలర్ షేక్ జహంగీర్. నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్ .ఎర్రోళ్ల సత్తి. జేఏసీ నాయకులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా. అల్లు కమలాకర్. ఎండి సిరాజ్. ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి

## ఫ్రెష్ బజ్ ఫ్రూట్స్ అండ్ జూసెస్ ది కోకోనట్ జ్యూస్ ఫ్యాక్టరీ లో

- ఫ్రెష్ ఫ్రూట్స్ అండ్ కోకోనట్ అండ్ జూసెస్ లభ్యం




ఉప్పల్/నగర నిజం: ఉప్పల్ భగాయత్ ఎచ్.ఎం.డి.ఎ లేఔట్ ఎల్బీనగర్ వెళ్లే దారిలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన ప్రోపరేటర్ సాయి నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఫ్రెష్ బజ్ ఫ్రూట్స్ అండ్ జూసెస్ ది కోకోనట్ జ్యూస్ ఫ్యాక్టరీ లో ఫ్రెష్ ఫ్రూట్స్ అండ్ కోకోనట్ అండ్ జూసెస్ లభిస్తాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద అన్ని రకాల పండ్లు, జూసులు, కోకోనట్ వాటర్, కోకోనట్ జ్యూస్ ఎంతో ఫ్రెష్ గా రుచికరంగా లభిస్తాయని అన్నారు. రాజమండ్రిలో ఈ జ్యూస్ సెంటర్ చాలా ఫేమస్ అని ఆ రుచిని హైదరాబాద్ ప్రజలకు అందించాలనే సదుద్దేశంతో ఇక్కడ ఏర్పాటు చేసామని అన్నారు. అన్నీ కూడా మావద్ద హోల్సేల్ లో లభిస్తాయని అన్నారు. అట్లాగే ఈవెంట్లకు పండ్ల జ్యూసులు, పండ్లు, కోకోనట్ జ్యూస్ లు సప్లై చేస్తామని అన్నారు. అయితే మంచి అంబియన్స్ తో కూర్చొని మీకు నచ్చిన జూసులు ఇక్కడ తాగవచ్చని తెలిపారు. కావున అందరూ ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన పండ్ల రసాలను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9705720970, 955353 1355 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

నగరనిజం
7ఆదివారండిసెంబర్,2025

# ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం



రాయికల్ డిసెంబర్ 06 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శనివారం అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం కన్నుల పండవగా జరిగింది. స్థానిక అయ్యప్ప దేవాలయం నుండి ప్రత్యేక రథంపై స్వామివారిని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. అనంతరం పట్టణ శివారులో ఉన్న పెద్ద చెరువుకు స్వామివారిని తీసుకెళ్లి చక్రస్నానం చేయించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కన్నె స్వాములు ,గురు స్వాములు చేసిన నృత్యాలు పట్టణ ప్రజలను